పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలను సాధించాలి

• డీఈఓ భిక్షపతి


నాంపల్లి : విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఈఓ భిక్షపతి

నాంపల్లి, ఫిబ్రవరి 14 : పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి మెరుగైన ఫలితాలు సాధించాలని డీఈఓ భిక్షపతి సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలంటే చదువుతోనే సాధ్యం అవుతుందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అదిస్తున్న సౌకర్యలు వారిని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి విజయశ్రీ, ఉపాధ్యాయులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

• మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి

అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 14 :అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, జడ్పీటీసీ తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. మండలంలోని కొత్తసామ్యగానితండాలో కొత్తగా ఏర్పాటుచేసిన అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గర్భిణులు , చిన్నా లు, బాలింతలకు కేంద్రం ద్వారా పౌష్టికాహారం అందిస్తారని, ఐదేండ్ల లోపు పిల్లలకు పాఠశాల పూర్వ విద్య అందిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఆలగడప పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్ , మాజీ సర్పంచ్ ధనావత్ సైదానాయక్, ధీరావత్ వెంకట్రాం నాయక్, చింతల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి సాయం

నీలగిరి, ఫిబ్రవరి 14 : నల్లగొండ శివారు చర్లపల్లి వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మెరుగు నవ కిశోర్ కుటుంబానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి తరుపున కాంగ్రెస్ నాయకులు బుధవారం రూ.2 లక్షలు అందజేశారు. అన్నెపర్తిలోన మెరుగు నవ కిశోర్ మృతదేహాన్ని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్ గౌడ్, సందర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆంగోతు ప్రదీప్ నాయక్, చిన్నాల జానయ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

త్రిపురారం, ఫిబ్రవరి 14: మండలంలోని లచ్యాతండాలో ఉపాధి హామీ నిధులు రూ.15 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ అనుముల పాండమ్మా శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ భారతీ భాస్కర్ నాయక్ బుధవారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు.

కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మీఅనిల్ నాయక్, సర్పంచ్ మంగ్తానాయక్, ముడిమల్ల బుచ్చిరెడ్డి, లలితాపాండునాయక్, చందు, రమేశ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి ఇంటర్ డిస్ట్రిక్ సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ పోటీలు

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 14: ఈనెల 22 నుంచి జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ కళాశాల మైదానంలో ఖేలో ఇండియా జీతో నల్లగొండ పేరుతో వరల్డ్ హిందూ లయన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్ డిస్ట్రిక్ సపక్ తక్రా, క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వరల్డ్ హిందూ లయన్స్ సంస్థ వ్యవస్థాపకుడు పెరిక సురేశ్ తెలిపారు. ఛాంపియన్ షిప్ పోటీలకు సంబందించిన పోస్టర్‌ను హైదరాబాద్‌లో బుధవారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో ఆవిష్కరించినట్లు తెలిపారు. హార్డ్ టెన్నిస్ బాల్‌తో టీ-10 నాకౌట్ పద్ధతిలో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సేపక్ తక్రా అనే క్రీడను గ్రామీణ ప్రాంతాల్లోకి తీసుకురవాలనే ఉద్దేశంతోనే నల్లగొండలో మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్నామన్నారు. 24,25 తేదీల్లో ఎన్‌జీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జాతీయ హాకీ శిక్షకుడిగా నల్లగొండ వాసి

కిరణ్‌ప్రసాద్

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 14 : ఈ నెల మూడో వారంలో ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరిగే ఫెడరేషన్ ఇంటర్నేషనల్ హాకీ అకాడమీ కోచింగ్ కోర్సుకు నల్లగొండకు చెందిన తడక కిరణ్‌ప్రసాద్ ఎంపికయ్యారు. కిరణ్ ప్రసాద్ ప్రస్తుతం ఇండియా ఆర్మీ లీఫ్ కోచ్‌గా పంజాబ్‌లోని జలంధర్‌లో విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో లెవల్ 2 హాకీ ట్రైనింగ్ చేసిన ఏకైక కోచ్‌గా ఉండి జాతీయ స్థాయిలో పేరు ప్రభ్యాతులు పొందడం పట్ల నల్లగొండ హాకీ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ప్లాట్ అమ్మబడును
నల్లగొండ పట్టణంలో సాగర్ హైవేకి అతి దగ్గరగా జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ ప్రక్కన వున్న పడమర ఫేస్ 215 చ॥గజముల ప్లాట్ అమ్మబడును. సంప్ర॥9963729593.
NLG-

WANTED
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777030 | భువనగిరి : 9182777030
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777106 | చౌటుప్పల్ : 9182777030

అధికారుల బాధ్యతల స్వీకరణ

ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ సూచన మేరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పలువురు అధికారులను బదిలీ చేసింది

నల్లగొండ ఏఎస్పీ, డీఎస్పీగా బాధ్యతలు స్వీకరిస్తున్న రాములు నాయక్, శివరాంరెడ్డి

బాధ్యతలు స్వీకరిస్తున్న జిల్లా సంక్షేమ అధికారిగా నర్సింహారావు

నీలగిరి, ఫిబ్రవరి 14 : జిల్లా అదనపు ఎస్పీగా బి.రాములునాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీగా పని చేస్తున్న రాములునాయక్‌ను నల్లగొండకు బదిలీ చేసింది. జిల్లా కేంద్రంతోపాటు పలు ప్రాంతాల్లో ఆయన ఎస్ఐ, సీఐ, నల్లగొండ డీఎస్పీగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయనకు పలువురు సీఐలు, ఎస్ఐలు, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

నల్లగొండ డీఎస్పీగా శివరాంరెడ్డి

నల్లగొండ డీఎస్పీగా కొలను శివరాంరెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. శివరాంరెడ్డి 1998 బ్యాచ్‌లో ఎస్ఐగా సెలెక్ట్ అయి కనగల్ మండలంలో తొలిసారిగా ఎస్ఐగా పనిచేశారు. అప్పటి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎస్ఐ, సీఐగా పనిచేశారు. నార్కట్‌పల్లి సీఐగాఉన్నప్పుడు డీఎస్పీగా పదోన్నతి పొంది రాచకొండ కమిషనరేట్‌కు బదిలీ అయి యాదాద్రి డివిజన్‌లో పనిచేశారు. అక్కడి నుంచి నల్లగొండ డీఎస్పీగా వచ్చారు.

మిర్యాలగూడ టూటౌన్ సీఐగా నాగార్జున

మిర్యాలగూడ : పట్టణ టూటౌన్ సీఐగా పిన్నెని నాగార్జున బుధ వారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎ.నర్సింహారావు హైదరాబాద్ రేంజ్ కార్యాలయానికి బదిలీపై వెళ్లగా అక్కడ సైబర్ క్రైమ్‌లో పనిచేస్తున్న నాగార్జునను ఆయన స్థానంలో నియమిస్తూ ఉన్నతా ధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

జిల్లా సంక్షేమ అధికారిగా నర్సింహారావు బాధ్యతలు స్వీకరణ

నల్లగొండ జిల్లా సంక్షేమ అధికారిగా కందికొండ నర్సింహారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ పీడీగాఉన్న కృష్ణవేణి బదిలీపై యాదాద్రిభువనగిరికి వెళ్లడంతో ఆమె స్థానంలో సూర్యాపేట జిల్లా సంక్షేమ అధికారిగా ఉంటూ అవంతీపురం బధిరుల పాఠశాలలో స్పెషల్ ఆధికారిగా పనిచేస్తున్న ఆయనను నల్గొండకు బదిలీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మహిళ, శిశువు, వృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు.

నల్లగొండ మున్సిపల్ కమిషనర్‌గా సంపత్ కుమార్

నల్లగొండ మున్సిపల్ కమిషనర్‌గా సంపత్‌కుమార్‌ను నియమిస్తూ మున్సిపల్ శాఖ అధికారులు బుధవారంఉత్తర్వులు జారీ చేశారు. సంపత్‌కుమార్ ప్రస్తుతం సిద్ధిపేట మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు రానున్నారు. రెండేళ్ల క్రితం నల్లగొండ మున్సిపల్ కమిషనర్‌గా వచ్చిన డాక్టర్ కేవీ రమణాచారి డిసెంబర్‌లో వెళ్లిపోవడంతో ఆయన స్థానంలో పబ్లిక్ హెల్త్ ఈఈ కందుకూరి వెంకటేశ్వర్లు ఇన్‌చార్జ్‌గా పనిచేశారు. తరువాత నల్లగొండ ఆర్డీఓ రవి ఆదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. దాంతో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన బదిలీల్లో సిద్దిపేట కమిషనర్‌గా ఉన్న సంపత్‌కుమార్‌ను నల్లగొండకు బదిలీ చేశారు. అలాగే నల్లగొండలో ఆదనపు కమిషనర్‌గా ఉన్న సయ్యద్ ముసాబ్ అహ్మద్ జల్‌పెల్లికి బదిలీ చేశారు.

చిట్యాల కమిషనర్‌గా వీరేందర్

చిట్యాల : చిట్యాల మున్సిపల్ కమిషనర్‌గా పి. వీరేందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించినట్లు మేనేజర్ నుజ్రహత్‌ఫాతిమా తెలిపారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు పురపాలక సంఘం నుంచి వీరేందర్ బదిలీపై చిట్యాలకు వచ్చినట్లు ఆమె పేర్కొన్నారు.

చందంపేట తాసీల్దార్‌గా శ్రీనివాసులు

చందంపేట : చందంపేట తహసీల్దార్‌గా ఎం.శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన రాములు అందుగులకు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో నాగర్‌కర్నూల్ జిల్లాలో ఏఓగా పని చేస్తున్న ఎం.శ్రీనివాసులు తహసీల్దార్‌గా చందంపేటకు బదిలీపై వచ్చారు.

కట్టంగూర్ తాసీల్దార్‌గా ప్రసాద్

కట్టంగూర్: కట్టంగూర్ తాసీల్దార్‌గా గుగులోతు ప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తాసీల్దార్‌గా పని చేసిన డొంకెన స్వప్న తిప్పర్తి బదిలీ కాగా ఆమె స్థానంలో నకిరేకల్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ బదిలీపై కట్టంగూర్ వచ్చారు.

చిట్యాల తాసీల్దార్‌గా కృష్ణ

చిట్యాల : చిట్యాల మండల తాసీల్దార్ జి. కృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తాసీల్దార్ దశరథ బదిలీపై చండూర్‌కు వెళ్లారు. జనరల్ ఎలక్షన్స్ 2024 సందర్భంగా ఈసీఐ ఆదేశాల మేరకు బదిలీలు చేసినట్లు జిల్లా అధికారులు తెలిపారు.

నార్కట్‌పల్లి తాసీల్దార్‌గా వెంకటేశ్వరరావు

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి తాసీల్దార్ వెంకటేశ్వర రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.మల్కాజ్‌గిరి ఆర్డీఓ కార్యాల యంలో డీఏఓగా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న తాసీల్దార్ పద్మ కనగల్‌కు బదిలీపై వెళ్లారు.

శాలిగౌరారం తాసీల్దార్ అన్వర్

శాలిగౌరారం: శాలిగౌరారం తాసీల్దార్‌గా ఎండీ అన్వర్ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన పాల్‌సింగ్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో హైదరాబాద్ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

కనగల్ ఎంపీఓగా సుమలత

నల్లగొండ సిటీ: కనగల్ ఎంపీఓగా సుమలత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎంపీఓగా పని చేసిన ముజీబుద్దీన్ నల్లగొండకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో మునుగోడులో పని చేస్తున్న సుమలత ఇక్కడకు బదిలీ చేయడంతో ఆమె బాధ్యతలు స్వీకరించారు.

తిరుమలగిరి(సాగర్) ఎస్ఐగా నారాయణరెడ్డి

తిరుమలగిరి(సాగర్): తిరుమలగిరి (సాగర్)ఎస్ఐగా వి.నారాయణరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండలోని సీసీఎస్‌లో పనిచేస్తున్న నారాయణరెడ్డి మండలానికి బదిలీకాగా ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ వి.సురేశ్ నల్లగొండ టూటౌన్ ఎస్ఐగా బదిలీపై వెళ్లారు.

మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి బదిలీ

నీలగిరి : మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో నిజామాబాద్ జిల్లా టాస్క్‌ఫోర్స్ ఏసీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాజేశ్‌రాజును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

టీఎన్‌జీఓస్ ప్రధాన కార్యదర్శిగా శేఖర్‌రెడ్డి

శేఖర్‌రెడ్డి

నీలగిరి, ఫిబ్రవరి 14 : తెలంగాణ నాన్‌గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా వైద్యారోగ్య శాఖ సీనియర్ అసిస్టెంట్ బేజాల శేఖర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైద్యారోగ్యశాఖ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న ఆయన బుధవారం టీఎన్‌జీఓస్ భవన్‌లో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో వైద్యారోగ్యశాఖ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు మహేశ్వరం కృష్ణయ్య, మహ్మద్ నజీరుద్దీన్‌లు శేఖర్‌రెడ్డిని సన్మానించారు.

నేడు అష్టలక్ష్మి ఆలయ వార్షికోత్సవం

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 14: మిర్యాలగూడ రైల్వేకాలనీలోని సాయిదత్త ఆశ్రమంలోని అష్టలక్ష్మి ఆలయ వార్షికోత్సవం గురువారం నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు గుండ శ్రీనివాస్, గుడుగుంట్ల నరేందర్ తెలిపారు. ఉదయం 9 గంటలకు లక్ష్మీనారాయణ స్వామి కల్యాణ వేడుకలు జరపనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు.

రేపు రాష్ట్ర వ్యాప్తంగా ఆటోలు బంద్

ఆటోల బంద్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆటో డ్రైవర్లు

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 14: ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి ఉచిత బస్సు పథకంతో ఆటో కార్మికులు రోడ్డు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర ఆటో ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో 16 న రాష్ట్ర వ్యాప్తంగా ఆటోల బంద్ నిర్వహిస్తున్నట్లు యూనియన్ నియోజకవర్గ కన్వీనర్ కలగొని యాదయ్య పిలుపునిచ్చారు. గడియారం సెంటర్‌లో బుధవారం ఆటోల బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఉచిత బస్సు పథకం అమలైన నాటి నుంచి ఎన్ని రకాలుగా నిరసనలు తెలిపిన ప్రభుత్వం స్పందించకోవడం సరైంది కాదన్నారు. మాకు మద్దతుగా ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు అందరూ మద్దతు తెలుపుతు 16 న ఆటోలతో పాటు లారీ , క్యాబ్‌లు కూడా బంద్‌లో ఉంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయ కులు ఈదుల వెంకన్న, బక్కయ్య, రోశయ్య, ఎండీ బాబ, హన్మంత్ నాయక్, నాగయ్య, గనీ, మహమూద్ పాల్గొన్నారు.

26 హోటళ్లలో సిలిండర్లు సీజ్

చిట్యాల : సీజ్ చేసిన సిలిండర్లతో అధికారులు

చిట్యాల, ఫిబ్రవరి 14 : చిట్యాల పట్టణంలో పలు హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, దుకాణాల్లో పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు లింగస్వామి, జ్యోతి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 26 డొమెస్టిక్ సిలిండర్స్‌ను సీజ్ చేశారు. డీసీఎస్ఓ నల్లగొండ ఆదేశానుసారం తనిఖీలు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డొమెస్టిక్ సిలిండర్లు వాడితే కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

హాలియా: టైం స్కూల్‌లో సామూహిక అక్షరాభ్యాసం

శాలిగౌరారం: గీతాంజలి పాఠశాలలో..

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 :మండలంలోని ఎల్లారెడ్డిగూడెం కృష్ణవేణి హైస్కూల్‌లో బుధవరం వసంత పంచమి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిలుముల బాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, చెన్నయ్య గౌడ్, పాఠశాల చైర్మన్ మట్టా సబిత, ఉపాధ్యాయుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టైం స్కూల్‌లో అక్షరాభ్యాసం

హాలియా, వసంత పంచమి సందర్భంగా హాలియా టైం పాఠశాలలో బుధవారం అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షరభ్యాసం చేయించారు. కార్యక్రమంలో డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి, డాక్టర్ రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు పాద పూజ

హాలియా న్యూకిడ్స్ పాఠశాలలో విద్యార్థులతో తల్లిదండ్రులకు పాద పూజ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మనాది శ్రీలతారవీందర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పా ల్గొన్నారు.

శాలిగౌరారం : మండల కేంద్రంలోని గీతాంజలి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో సరస్వతి అమ్మవారి ఫోటో వద్ద పూజలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దొంతూరి పరమేశ్, ప్రిన్స్‌పాల్ ప్రభంజన ం ఉన్నారు.

హాలియా : న్యూ కిడ్స్ స్కూల్‌లో పాద పూజ

పీఏపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా మణిపాల్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

భాధ్యతలు స్వీకరిస్తున్న మణిపాల్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 14 : పీఏపల్లి సహకార పరపతి సంఘం చైర్మన్‌గా తేరా మణిపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా సీతారాం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వారం రోజుల క్రితం డైరెక్టర్లు కొత్త చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకున్నారు. సీఈఓ వెంకటేశ్వర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతర పాలకమండలి సన్మానించింది. కార్యక్రమంలో సీఈఓ వెంకటేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుకి ఈకేవైసీ నమోదు చేయించాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీటీసీఎస్ శ్రీనివాస్‌గౌడ్

చందంపేట(దేవరకొండ), ఫిబ్రవరి 14 : రేషన్ డీలర్లు తమ పరిధిలో రేషన్‌కార్డులో పేరు నమోదై ఉన్న వారి ఈకేవైసీని తప్పని సరిగా నమోదు చేయించేందుకు విధిగా డీలర్లు రేషన్ దుకాణాల్లో అందుబాటులో ఉండాలని దేవరకొండ పౌర సరఫరాల అధికారి, డీటీసీఎస్ హనుమంతు శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో బుధవారం నిర్వహించిన డివిజన్ స్థాయి రేషన్ డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి మండలంలో ఇప్పటికే 50 నుంచి 60 శాతం మాత్రమే ఈకేవైసీ నమోదు చేయబడిందని, వంద శాతం ఈకేవైసీ నమోదు చేయించేలా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈకేవైసీ నమోదులో నిర్లక్ష్యం సహించేది లేదని, రేషన్ డీలర్లు ఆధరైజేషన్ కలిగి ఉండాలని సూచించారు. సమావేశంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు గన్నెబోయిన మల్లేశ్‌యాదవ్, కొర్ర శంకర్‌నాయక్, నరేందర్,బద్దెల శ్రీనివాస్, వెంకటయ్య, భాషానాయక్, శ్రీనివాస్, రెడ్డి, గోగికార్ సురేశ్‌కుమార్, భాషా నాయక్, పచ్చిపాల కృష్ణయ్య పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

రాము కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఇండిపెండెంట్ ఆటో యూనియన్ సభ్యులు

మిర్యాలగూడటౌన్, ఫిబ్రవరి14: మిర్యాలగూడ పట్టణంలోని కల్వాడకు చెందిన ఆటోడ్రైవర్ కోళ్లరాము అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. స్వతంత్ర ప్రజాపోరు సమితి వ్యవస్థాపక జాతీయ చైర్మన్ జిల్లా రవి ఆధ్వర్యంలో బుధవారం ఆయన కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఇండిపెండెంట్ ఆటోయూనియన్ సభ్యులు బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందించడం అభినందించతగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ఎస్‌పీపీఎస్ ఉపాధ్యక్షుడు బంటుశేఖర్, పేరపాక శ్రీను, ప్రధాన కార్యదర్శి జాన్ సల్మాన్, సహాయకార్యదర్శి బాబా, సభ్యులు ఖదీర్, రఫీ, వెంకట్, శ్రీను,మల్లయ్య, రమేశ్, సైదులు, గోపి,శంకర్ పాల్గొన్నారు.

16న గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి : సీఐటీయూ

చిట్యాల : సమావేశంలో మాట్లాడుతున్న వీరారెడ్డి

చిట్యాల, ఫిబ్రవరి 14 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న నిర్వహించే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో స్థానిక మేక లింగయ్య స్మారక భవనంలోగ్రామపంచాయతీ వర్కర్స్ యూని యన్(సీఐటీయూ) మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవారికి రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తామని మాయమాటలు చెప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరూరి మల్లేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో స ఎండి సలీం, జిట్ట నగేశ్ పాల్గొన్నారు.

సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండలకేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో 16న జరిగే సమ్మె కరపత్రాలను ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, సిరిపంగి, యాదయ్య, సైదులు, శంకరయ్య పాల్గొన్నారు.

నిడమనూరులో సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

నిడమనూరు : ఈ నెల 16 న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె పోస్టర్‌ను బుధవారం విడు